1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152


Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 205 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 20 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 205 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 20 June 2025 PAGES : 8 PRICE : 3/-

## జగన్ టూర్ లో అత్యుత్సాహం.. అంబటి రాంబాబుపై కేసు

కొర్రపాడు వద్ద బారికేడ్లు తోసేసి
అంబటి రాంబాబు పోలీసులతో వాగ్వాదం
పోలీసుల విధులకు ఆటంకం
కలిగించారంటూ ఎఫ్ఐఆర్
కేసు నమోదు చేసిన
సత్తెనపల్లి రూరల్ పోలీసులు




## కదలని 'ఇరాన్ నీడలు'.. ఒంటరిగా టెహ్రాన్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 19)

పశ్చిమాసియా రణరంగంలా మారింది. ఇజ్రాయెల్- ఇరాన్ పరస్పరం బాంబుల మోత మోగిస్తున్నాయి. ఇప్పటికే ఇరుదేశాల్లోని కీలక ప్రాంతాలు ధ్వంసమయ్యాయి. మరోవైపు తమతో అణుకార్యక్రమానికి ఒప్పందం కుదుర్చుకోవడం లేదన్న గుర్రుతో అగ్రరాజ్యం అమెరికా కూడా ఇరాన్‌పై కత్తులు నూరుతోంది. అదును చూసి దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉంది. -మిగతా 2లో

# అణచివేత అనే పదానికి నిర్వచనంగా చంద్రబాబు



- ప్రతిపక్ష నాయకుడు ప్రజలను కలవకుండా ఆంక్షలు పెట్టడమా?
- ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- దేశ చరిత్రలోనే బహుశా ఇదే ప్రప్రథమం అంటూ చంద్రబాబుపై మండిపడ్డ జగన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 19)

ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలను, మా పార్టీ నాయకులను కలవాలనుకుంటే ప్రభుత్వం ఎందుకు ఇన్ని ఆంక్షలు పెడుతోందని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం కొనసాగుతున్న అణచివేతపై ప్రజలకు నిజం తెలియాల్సి ఉందనే ఈ ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ రోజు మధ్యాహ్నం జగన్ ప్రెస్ మీట్ నిర్వహించారు. నిన్న గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లిలో తాను పర్యటిస్తే పోలీసు బలగాలను మోహరించి ఎక్కడికక్కడ ప్రజలను అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ ఏడాది కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని చెప్పారు. బహుశా దేశ చరిత్రలో ఇంత వ్యతిరేకతను ఎదుర్కొంటున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోనే ఉందని జగన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అణచివేత అనే పదానికి చంద్రబాబు నిర్వచనంగా మారారని ఆరోపించారు. సత్తెనపల్లిలో బుధవారం నిర్వహించిన తన పర్యటన మొత్తం కర్ఫ్యూ పరిస్థితుల మధ్య జరిగిందని జగన్ ఆరోపించారు. తాను ప్రజలను కలవడానికి ఆంక్షలు విధించాల్సిన అవసరం ఏమొచ్చిందని, చంద్రబాబు ఎందుకు ఇంతలా భయపడుతున్నారని జగన్ ప్రశ్నించారు. తన పర్యటన సందర్భంగా ప్రజలు, పార్టీ నేతలు ఎవరూ రాకుండా అధికారుల ద్వారా -మిగతా 2లో

## ఏడాదిలో సాధించిన విజయాలు.. డిప్యూటీ సీఎం పవన్ ప్రగతి నివేదిక



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 19)

ఏడాది పాలన, అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రగతి నివేదిక పేరుతో లేఖ విడుదల చేశారు. ఏడాది క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలిచి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అభివృద్ధికి దూరమై శాంతిభద్రతలు క్షీణించి, యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకొని, మహిళలకు రక్షణ కరువై.. రాజధాని నిర్మాణం ఆగిపోయిన సమయంలో ప్రజలు కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. రాష్ట్రాన్ని రక్షించేందుకు, ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరించేందుకు ప్రధాని మోదీ, సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన నాయకుడు, సీఎం చంద్రబాబు సారథ్యంలో పోటీ చేశామని, అందరి సమష్టి సహకారంతో ఎన్డీయే కూటమి 164 అసెంబ్లీ సీట్లు గెలిచి 94శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు.ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వివరించారు. గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని.. ఏడాది కాలంలోనే చేసి చూపిస్తూ, ప్రజలతో పాటు, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని పరితపించే వ్యక్తిగా.. ఏడాది కాలంలో తన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని,

## ఏపీ, తెలంగాణ.. ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం




(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 19)

సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు. "మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు. కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం. ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదు. కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయి. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు నేను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు "అని చంద్రబాబు అన్నారు.

## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి: అమిత్ షా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 19)

విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు.

"ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలి" అని అమిత్ షా పిలుపునిచ్చారు.మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం -మిగతా 2లో

## రప్పా రప్పా.. అని ఎవరిని నరుకుతారు? ప్రజలనా?: మంత్రి పయ్యావుల




(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 19)

ఓటమి నుంచి వైకాపా నేతలు ఇంకా పాఠం నేర్చుకోలేదని, ఎందుకు ఓడిపోయామనే పరిశీలన కూడా చేసుకోలేదని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. వైఎస్ జగన్ పల్నాడు పర్యటన అంశంపై మంత్రి మీడియాతో మాట్లాడారు. -మిగతా 2లో

## జగన్... 'యోగాంధ్ర'లో పాల్గొని ఫ్రస్టేషన్ తగ్గించుకో: మంత్రి అనగాని సలహా

గంజాయి బ్యాచ్, ఉన్మాదులతో జగన్ తిరుగుతున్నారని ఆరోపణ

2024 ఎన్నికల ఫలితాలతో జగన్ మానసిక స్థితి దెబ్బతిన్నదని వ్యాఖ్య



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 19)

పులివెందుల శాసనసభ్యుడు జగన్ రెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేదని, ఆయన గంజాయి బ్యాచ్, ఉన్మాదులు, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లతో సమావేశమవుతున్నారని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు %ఇ% రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో పాల్గొంటే జగన్ రెడ్డిలో ఉన్న ఫ్రస్టేషన్ కొంతైనా తగ్గుతుందని ఆయన హితవు పలికారు.అల్లర్లు సృష్టించడం మానుకుని యోగాసనాలు వేస్తే మానసిక పరిస్థితి మెరుగుపడుతుందని మంత్రి సూచించారు. ఫ్రస్టేషన్‌లో -మిగతా 2లో

## ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తయారు చేస్తున్నాం: నారా లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 19)

ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తయారు చేస్తున్నామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గురువారం దిల్లీలో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. "ప్రతి ఎమ్మెల్యేకి పనితీరుకు సంబంధించి నివేదిక ఇస్తాం. కొందరు ఎమ్మెల్యేలు పనితీరును మార్చుకోవాల్సిన అవసరం ఉంది. పనితీరు మార్చుకునేందుకు ఎమ్మెల్యేలకు 3 నెలలు గడువు ఇస్తాం. తల్లికి వందనం నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం 95 శాతం పూర్తయింది. డేటా గ్యాప్, సాంకేతిక సమస్యల వల్ల 5 శాతం ఆగింది. అమ్మఒడి నిబంధనలతోనే తల్లికి వందనం -మిగతా 2లో



# అణచివేత అనే పదానికి నిర్వచనంగా చంద్రబాబు

బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల సమస్యలు బయటకు రాకుండా ఉండేందుకే ప్రభుత్వం అణచివేతకు పాల్పడుతోందని, రైతుల సమస్యలు వెలుగులోకి రాకుండా టాపిక్ డైవర్షన్ చేస్తోందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు.

**వైసీపీ నాయకులపై తప్పుడు కేసులు**

ప్రజల సమస్యలపై ఎవరూ గొంతెత్తకుండా వైసీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతోందని జగన్ ఆరోపించారు. సత్తెనపల్లిలో తన పర్యటన ఎంతగా సక్సెస్ అయిందో తనకంటే మీడియాకే ఎక్కువ తెలుసని చెప్పారు. నాయకుల గొంతు నొక్కేందుకే తప్పుడు కేసులు పెడుతోందని, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై కేసు ఇదే కోవలోకి చెందిందని ఆరోపించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఇరికించేందుకు ఆయన గన్ మెన్ తోనే స్టేట్ మెంట్ ఇప్పించుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. తప్పుడు స్టేట్ మెంట్ ఇవ్వనని చెప్పినందుకు గన్ మెన్ పై దాడి చేయించారని చెప్పారు. తనపై జరిగిన దాడికి సంబంధించిన వీడియో ఫుటేజీతో పాటు ఆ గన్ మెన్ డీజీపీకి, గవర్నర్ కు, రాష్ట్రపతికి లేఖలు పంపాడని గుర్తుచేశారు. దీనిపై న్యాయపోరాటం కూడా చేస్తున్నాడని జగన్ చెప్పారు.

**ప్రతిపక్ష నాయకుడిని భూస్థాపితం చేస్తారట..**

ఎల్లో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రతిపక్షాన్ని, ప్రతిపక్ష నాయకుడిని భూస్థాపితం చేస్తానని వ్యాఖ్యానించాడు. దీనిపై స్పందిస్తూ 'ఎప్పుడు భూస్థాపితం చేస్తారు' అని సదరు యాంకర్, ఆ టీవీ యజమాని అడుగుతున్నాడని విమర్శించారు. ఇదిగో మొదలు పెట్టేశాం, ఇక భూస్థాపితం చేసేస్తామని చంద్రబాబు బదులిచ్చాడని చెప్పారు. '76 ఏళ్ల వయసులో ఈ మాటలేంటి, రెడ్ బుక్ రాజ్యాంగ పాలన ఏంటి, ఈ బెదిరింపులు ఏంటి.. వాడిని తొక్కుతా, వీడిని తొక్కుతా అనే మాటలేంటి?' అని జగన్ నిలదీశారు. ప్రజలు ఏదో దయతలచి అధికారం కట్టబెడితే వారికి మంచి చేయాల్సింది పోయి ఈ బెదిరింపులు ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను, చేయాల్సిన, చేస్తానని చెప్పిన పనులను పక్కన పెట్టి అబద్ధాలు, మోసాలతో చంద్రబాబు పాలన సాగిస్తున్నాడని మండిపడ్డారు. ఈ మోసాలపై నిలదీసే వారిని భూస్థాపితం చేస్తానని బెదిరించడమేంటని జగన్ ప్రశ్నించారు.

# జగన్ టూర్ లో అత్యుత్సాహం.. అంబటి రాంబాబుపై కేసు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 19)

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పర్యటనలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ ఆ పార్టీ నేత అంబటి రాంబాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు. భారత న్యాయ సంహితలోని 188, 332, 353, 427 సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఈమేరకు అంబటి రాంబాబుపై కేసు నమోదైంది. జగన్ నిన్న సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. వైసీపీ అధినేతకు మద్దతుగా నేతలు, కార్యకర్తలు వాహనాల ర్యాలీ చేపట్టారు. గుంటూరు, నల్లపాడు, మేడికొండూరు మీదుగా పల్నాడు జిల్లా వరకు ర్యాలీ సాగింది.

ఈ క్రమంలో కొర్రపాడు శివారులోని ఒక పెట్రోల్ బంకు వద్ద పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటుచేశారు. జగన్ కారుతో పాటు ముందున్న వాహనాలను వదిలి వెనకున్న వాహనాలను కొద్దిసేపు ఆపేశారు. రద్దీని నియంత్రించే క్రమంలో ఈ చర్యలు చేపట్టారు.వాహనాలు ఆగిపోవడంతో మాజీమంత్రి అంబటి రాంబాబు అక్కడికి చేరుకుని కార్లు ఎందుకు ఆపారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. జగన్ కాన్వాయ్ కి ఇబ్బంది కలగకూడదని, ఏటుకూరు వద్ద ప్రమాదంలో వృద్ధుడు చనిపోవడంతో ముందుజాగ్రత్తగా వాహనాలను నిలిపివేశామని పోలీసులు వివరించినా అంబటి రాంబాబు వినిపించుకోలేదు. ఓ దశలో తన సోదరుడు మురళితో కలిసి రోడ్డుపై అడ్డుగా పెట్టిన బారికేడ్లు నెట్టేశారు. అడ్డుచెప్పిన పోలీసులపైకి దూసుకెళ్లారు. దీంతో తమ విధులకు ఆటంకం కలిగించారంటూ అంబటి రాంబాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మొదటి పేజీ తరువాయి

# జగన్... 'యోగాంధ్ర'లో పాల్గొని ఫ్రస్టేషన్ తగ్గించుకో: మంత్రి అనగాని సలహా

జగన్ రెడ్డి ఏది పడితే అది మాట్లాడుతున్నారని, "చంపేస్తాం, నరికేస్తాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీలోని కొందరు సైకోల చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి, చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని అనగాని ఆరోపించారు. నెలకు ఒకరోజు ప్రజల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడం, ఏడాది క్రితం చనిపోయిన వారిని ఇప్పుడు పరామర్శించడం వంటి పనులు చేస్తున్నారని, ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. తన వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి మరణిస్తున్నా పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.ఎర్రగడ్డ పిచ్చి ఆసుపత్రిలో ఉండే రోగులకు ఉండే లక్షణాలన్నీ జగన్‌లో కనిపిస్తున్నాయని అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పుతో జగన్ రెడ్డి మానసిక స్థితి దెబ్బతిన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో యావత్ ప్రపంచం మన వైపు చూసేలా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వైజాగ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నామని మంత్రి గుర్తుచేశారు. జగన్ రెడ్డి ఇప్పటికైనా మించిపోయింది లేదని, వెంటనే యోగాంధ్రలో పాల్గొంటే ఆయన అసహనం కాస్తయినా తగ్గి, ఇలాంటి పిచ్చి చేష్టలు మానుకుంటారని ఆశిస్తున్నట్లు అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# కదలని 'ఇరాన్ నీడలు' ఒంటరిగా టెహ్రాన్

ఈ క్రమంలో ఇరాన్ రాజకీయ నాయకత్వ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. ఇంత జరుగుతున్నా.. ఇన్నాళ్లూ ఇరాన్ పాలు పోసి పెంచిన హమాస్ , హెజ్‌బొల్లా , హూతీలు లాంటి ముసుగు సంస్థల జాడ ఏమాత్రం కనిపించడం లేదు. పెద్దన్నకు ఆపదొస్తే.. తమ్ముళ్లంతా ఎటు వెళ్లినట్లు? పశ్చిమాసియాలో ఓ బలమైన శక్తిగా ఎదిగిన ఇరాన్.. అనధికారిక సైన్యాన్ని పెద్ద ఎత్తున సమకూర్చుకుంది. పాలస్తీనాలో హమాస్, లెబనాన్‌లో హెజ్‌బొల్లా, యెమెన్‌లో హూతీలు, ఇరాక్‌లో కొన్ని ముసుగు సంస్థలను (ప్రాక్సీ దళాలు) ఏర్పాటు చేసి.. ప్రత్యక్షంగా, పరోక్షంగా వాటి అభివృద్ధికి దోహదపడింది. నేరుగా తాను యుద్ధరంగంలోకి దిగకుండా.. శత్రుదేశాలపై వీరిని ఉసిగొల్పేది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ –హమాస్ యుద్ధం మొదలైంది. ఆ ఉగ్ర సంస్థకు సాయం చేసేందుకు హెజ్‌బొల్లా ముందుకురావడంతో ఆ యుద్ధం బీరుట్ వరకు ఎగబాకింది. ఇజ్రాయెల్ ప్రతాపానికి హమాస్, హెజ్‌బొల్లాలోని అగ్రనాయకత్వం తుడిచిపెట్టుకుపోయాయి. ఆయా వర్గాల్లో అంతర్గత కుమ్ములాటలు కూడా మొదలైనట్లు తెలుస్తోంది. వారిని ఏకతాటి మీదకు తీసుకురావాల్సిన ఇరాన్‌లో ప్రస్తుతం అనిశ్చితి కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరించడంతో 'ఇరాన్' ఒంటరి పోరాటం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**చతికిల పడిన నమ్మినబంటు :** హెజ్‌బొల్లా.. లెబనాన్‌లో అత్యంత శక్తివంతమైన షియా పారామిలటరీ గ్రూప్. ఇరాన్‌కు నమ్మిన బంటు. గతంలో ఇజ్రాయెల్ హమాస్‌పై దాడికి దిగిన సమయంలో.. 'పెద్దన్న' ఆదేశాలతో లెబనాన్ సరిహద్దులోని ఇజ్రాయెల్ ప్రాంతాలపై క్షిపణి దాడులకు దిగింది. అలాంటిది.. ఇరాన్‌కే ఆపద ముంచుకొస్తున్న సమయంలో మాత్రం స్తబ్దుగా వ్యవహరిస్తోంది. అయితే, ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటికే హెజ్‌బొల్లా తీవ్రంగా నష్టపోయినట్లు తెలుస్తోంది. అగ్రనేత హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ సైన్యం మట్టుబెట్టింది. ఆ తర్వాత దాని పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. నాయకత్వ లేమితోపాటు, శక్తి సామర్థ్యాలపై నమ్మకం సన్నగిల్లినట్లు అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. అంతేకాకుండా ప్రస్తుత అగ్రనేత నయీమ్ ఖాసిమ్ ఇరాన్‌కు అనుకూలంగా వ్యవహరించడం లేదన్న వాదనలు కూడా ఉన్నాయి. ఈ తరుణంలో మరోసారి యుద్ధరంగంలోకి దిగేందుకు హెజ్‌బొల్లా వెనకడుగు వేస్తోంది.

**హమాస్..శిథిలం :** పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్.. గాజాలో స్వయం ప్రకటిత రారాజుగా వర్ధిల్లింది. అయితే, రెండేళ్ల క్రితం ఇజ్రాయెల్‌తో ప్రారంభమైన యుద్ధం తర్వాత దాదాపు నామరూపాల్లేకుండా పోయింది. అగ్రనేతలు హనియే, సిన్వర్‌లను ఇజ్రాయెల్ సైన్యం ఐడీఎఫ్ మట్టుబెట్టింది. అంతేకాకుండా టెల్‌అవీవ్ బాంబు దాడులతో గాజా ప్రాంతం శిథిలమైంది. సంక్షోభ పరిస్థితుల్లో హమాస్‌ను ముందుండి నడిపించాల్సిన నేత ఖలీద్ ఖతార్‌కు పారిపోయాడు. దీంతో నాయకత్వ లేమితో హమాస్ ఇబ్బందులు పడుతోంది. ఈ క్రమంలో ఇరాన్‌కు మద్దతిచ్చేందుకు ఆ గ్రూప్ క్షేత్రస్థాయి నాయకులు ఎంతవరకు సిద్ధంగా ఉన్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**మిలీషియాల పరిస్థితి అంతే..** ఇరాన్‌తో పొత్తుపెట్టుకున్న ఇరాక్‌లోని షియా మిలీషియాలు (ఖతాయిబ్ హెజ్‌బొల్లా) అక్కడి అమెరికా దళాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, ఇరాన్ ప్రయోజనాలను కాపాడేవారు. కానీ, ప్రస్తుతం అమెరికా నేరుగా ఇరాన్‌పైనే దాడులకు సిద్ధమవుతున్న తరుణంలో ఇకపై ఇరాక్‌లోని షియా మిలిషియాలు కూడా వెనక్కి తగ్గే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ తొలిసారిగా జనవరిలో దాడులకు తెగబడింది. అప్పట్లో షియా మిలీషియా గ్రూప్ కేవలం దాడులను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించింది. కానీ, ఇరాన్‌కు అండగా ఉంటున్నట్లు మాత్రం చెప్పలేదు. మరోవైపు అటు ఇరాన్, ఇటు అమెరికాతో మంచి సంబంధాలున్న ఇరాక్ ప్రధాని మహ్మద్ అల్ సుడానీ కూడా మిలీషియా కమాండర్లను సంఘర్షణలకు దూరంగా ఉండాలని సూచించారు. దీంతో వారు కూడా ఇరాన్‌కు మద్దతుగా నిలిచే పరిస్థితులు కనిపించడం లేదు.

**కాస్త దగ్గరగా ఉన్నది హూతీలే! :** ఇరాన్ పెంచి పోషించిన ముసుగు సంస్థల్లో ప్రస్తుతం ఆ దేశానికి కాస్తో కూస్తో మద్దతుగా నిలుస్తున్నవారు హూతీలే. ఇజ్రాయెల్‌పై క్షిపణులు ప్రయోగించారు. అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్నప్పటికీ.. వారు కూడా ఆత్మరక్షణలో పడ్డారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో హూతీలకు చెందిన పలు క్షిపణులను అమెరికా నేల కూల్చింది. దీంతో వారికి కూడా భయం పట్టుకుంది. ఇరాన్‌కు మద్దతిస్తున్నటు చెబుతున్నారనే తప్ప..పూర్తి స్థాయిలో ముందుకు రావడం లేదు. ఈ పరిణామాల నేపథ్యంలో.. ఇజ్రాయెల్, అమెరికాల దూకుడును ఒంటరిగా మారిన ఇరాన్ ఎంతవరకు నిలువరిస్తుందో చూడాలి.

# ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తయారు చేస్తున్నాం: నారా లోకేశ్

అమలు చేస్తున్నాం. వైకాపా నేతలు విమర్శిస్తే అప్పటి నిబంధనలు తప్పు అన్నట్టే. తల్లికి వందనం నిధులు నా జేబులోకి వచ్చాయన్న విమర్శలు వచ్చాయి. తప్పుడు విమర్శలపై న్యాయపరంగా చర్యలు తప్పక ఉంటాయి. తల్లికి వందనం నిధులు నా జేబుల్లోకి వచ్చాయన్నారు.. ఏ జేబో అని వెదుకుతున్నా" అని ఎద్దేవా చేశారు.

# రప్పా రప్పా.. అని ఎవరిని నరుకుతారు? ప్రజలనా?: మంత్రి పయ్యావుల

"నక్సలైట్లను చూసి కలబడి నిలబడిన నాయకుడు చంద్రబాబు. రౌడీలను సమీకరించి రాష్ట్రాన్ని భయపెట్టాలనుకుంటున్నారా.. జగన్? పోలీసు వ్యవస్థను ఉపయోగించి గతంలో అరాచకం చేశారు. అందుకే గతంలో జరిగిన అరాచకాలను ప్రజలు రప్పా రప్పా నరికారు. ప్రభుత్వంపై కాదు.. ప్రజలపైనే వైకాపా తిరుగుబాటు. రప్పా రప్పా అని ఎవరిని నరుకుతారు? ప్రజలనా? ఏడాది కిందట చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శనా? పరామర్శ పర్యటనలో ఇద్దరు చనిపోతే పరామర్శించలేదే. సొంత బాబాయి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదు" అని పయ్యావుల ప్రశ్నించారు.

# ఏడాదిలో సాధించిన విజయాలు.. డిప్యూటీ సీఎం పవన్ ప్రగతి నివేదిక

సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచుతున్నట్లు తెలిపారు.పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదికను ప్రజలందరూ నిశితంగా పరిశీలించి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో ఇంతకు రెట్టింపు అభివృద్ధి చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని, దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తున్న ఉన్నతాధికారులు, ఉద్యోగులను అభినందించారు.

# ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి: అమిత్ షా

విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

# యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)

ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మినీ స్టేడియం ను సందర్శించి ఈ నెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సుమారు 5 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు యోగ కార్యక్రమానికి హాజరగుచున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యోగ కార్యక్రమం ఏర్పాట్లు, ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనుచున్నారని, అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు ఈ యోగ కార్యక్రమంలో పాల్గొనబోతున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో 11 లక్షల మంది ప్రజలు రిజిస్ట్రేషన్ అయివున్నారని, 6458 ప్రదేశాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు పెద్ద ఎత్తున 21 న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, మెప్మా, డిఆర్డిఏ పిడిలు శ్రీహరి, నారాయణ, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.







షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ఎంఆర్‌సీలో మూలుగుతున్న బ్యాగులు, పుస్తకాలు

వారం రోజులు గడుస్తున్నా పాఠశాలలకు చేరని వైనం
నిద్రమత్తులో విద్యాశాఖ అధికారి

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 19)

కొండపి మండలంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమవుతోంది. ఈ నెల 11వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు తెరుచుకున్నాయి. (తరువాయి 4లో...)

# పుస్తకాల పేరుతో రూ.60 లక్షల దోపిడి



- ఎంఆర్‌పిలు లేకుండా నోటు బుక్స్ ముద్రణ
- ఇదీ ప్రయివేటు పాఠశాలల భాగోతం
- 1000 మంది విద్యార్థుల పుస్తకాల కొనుగోళ్లతోనే టీచర్ల జీతాల చెల్లింపులు
- పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఇతరత్రా అన్నీ వెరసి ఎంఆర్‌పితో కూడినా రూ.7000 దాటని వైనం
- రూ.11,000 వసూలు చేస్తున్న యాజమాన్యాలు
- ఇవి కా ప్రభుత్వ పుస్తకాలు బయట కొనుగోలు చేయాలి
- బట్టలు, షూస్ మరో రూ.6000కు పైగా బాదుడు
- తల్లికి వందనం ప్రయివేటు పాఠశాలలకు సమర్పణ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 19)

*1000 మంది విద్యార్థులున్న ఓ ప్రయివేటు పాఠశాల పుస్తకాల పేరుతో దాదాపు రూ.60 లక్షల ఆదాయం గడిస్తుంది... ఆ ఆదాయంతోనే పాఠశాలలో పని చేసే టీచర్లకు ఏడాది పొడుగునా ఇవ్వాల్సిన జీతాలు చెల్లిస్తారని చెప్పడంలో వింతేమీ లేదు. ఇది ఒక్క పొదిలి పట్టణంలోనే కాదు ప్రయివేటు పాఠశాలలు నడుపుతున్న ప్రతి ఒక్కరి పరిస్థితి ఇదీ. కాని ప్రశ్నించాల్సిన తల్లిదండ్రులు మౌనంగా ఉండడమే ఈ పరిస్థితి కారణం. ఎంఆర్‌పి ధరల కన్నా అధికంగా నిలువునా దోచుకుంటున్నా ప్రశ్నించడానికి వెనుకడుగు వేస్తున్న తల్లిదండ్రులున్నంత కాలం ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల దోపిడీ కి అడ్డుకట్ట వేసే పరిస్థితి లేదు....!!!*



పొదిలిలోని ఓ ప్రయివేటు పాఠశాల తమ విద్యార్థుల పుస్తకాల అమ్మకాల ద్వారానే ఏకంగా రూ.60 లక్షల ఆదాయం గడిస్తూ, ఆ మొత్తంతోనే ఏడాది పొడవునా టీచర్లకు జీతాలు చెల్లిస్తోంది! ఇది ఒక్క పాఠశాలకే పరిమితం కాదు - పొదిలిలోని దాదాపు 90 శాతం ప్రయివేటు పాఠశాల ఇదే విధంగా తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతోంది.

**ఎంఆర్‌పిలు లేని నోట్‌బుక్స్ - అదనపు వసూళ్ల వెనక బాగోతం**

నిజానికి, 9వ తరగతి విద్యార్థికి అవసరమైన పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, ఇతర సామాగ్రి మొత్తం కలిపినా ఎంఆర్‌పి ధరల ప్రకారం రూ.7,000 దాటదు. కానీ పాఠశాలలు తల్లిదండ్రుల దగ్గర రూ.10,000 నుంచి రూ.11,000 వరకు వసూలు చేస్తున్నాయి. అంటే ఒక్కో విద్యార్థి నుంచి రూ.3,000 - రూ.4,000 అదనంగా దోచుకుంటున్నాయి. ఈ నోట్‌బుక్స్‌పై ఎలాంటి ధరలు లేబుల్స్ లేకుండా ముద్రించడం ద్వారా కనీస నిబంధనలు పాటించకుండానే విద్యార్థుల పైన దాడి కొనసాగిస్తున్నారు. ఇది స్పష్టమైన నిర్బంధ దోపిడీ, అధికారుల మౌనం దీనికి శక్తిని చేకూర్చుతోంది.

**'తల్లికి వందనం' సాయం - స్కూల్ యాజమాన్యాల వేటలో!**

ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో వచ్చిన రూ.26,000 (ప్రతి ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే) కూడా చిరునవ్వులు కనిపించకముందే పాఠశాలల ఖాతాల్లోకి జారుతోంది. పుస్తకాల ధరలు, యూనిఫాంలు, షూస్, బ్యాగులు, స్టేషనరీ అనే పేర్లతో తల్లిదండ్రుల ఖాతాల నుండి నేరుగా స్కూళ్లకి డబ్బు తరలిపోతోంది.

**కమిషన్ బేరాలు - విద్యాపై వ్యాపార పల్లకీ :** పుస్తక సరఫరాదారులు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు 35శాతం వరకు కమిషన్ ఇస్తుండటంతో, ఒక్కో విద్యార్థిపై పాఠశాలలకు కనీసం రూ.2,450 అదనపు లాభం లభిస్తోంది. దీంతో పుస్తక వ్యాపారం పేరుతో పాఠశాలలు రూ.5,450 నుంచి రూ.6,450 వరకు లాభం పొందుతున్నాయి.

**బట్టలు, షూస్, పెన్నులు... ఖర్చు అంతేనా?**

పుస్తకాలతో పాటు బట్టలు, షూస్, పెన్నులు, బ్యాగులు మొదలైనవి కలిపి మరో రూ.6,000 వరకు ఖర్చవుతోంది. అంటే స్కూల్ ఫీజు కంటే ఎక్కువగా తల్లిదండ్రులు ఇతరత్రా ఖర్చులకు చెల్లించాల్సిన పరిస్థితి! కొన్ని చోట్ల ఫీజు రూ.20,000 అయితే, పుస్తకాల బాదుడు కూడా అదే స్థాయిలో ఉండటం తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని మట్టిలో కలిపేస్తోంది.

**ప్రభుత్వం కన్నా బలమైనది స్కూల్ యాజమాన్యం?**

విద్యాశాఖ అధికారులకు ఈ విషయాలన్నీ తెలిసే ఉన్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కానీ రాజకీయ నేతల సిఫార్సులతోనే అధికారులు మౌనంగా ఉండిపోయే పరిస్థితి ఏర్పడినట్టు తెలిసింది. తనిఖీల పేరుతో ఊచలాగుతారు కానీ, చర్యలపై ఆచరణలో లేదు.

**మరి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందిస్తారా?**

ఈ దోపిడీని అరికట్టాలంటే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హస్తక్షేపం తప్పనిసరి. ప్రస్తుతం తల్లిదండ్రుల మౌనం, అధికారుల అజాగ్రత్త ప్రైవేటు పాఠశాలలకు వరంగా మారింది. కానీ మరో విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే ఈ దోపిడీకి చెక్ వేయాలంటే మంత్రివర్గ స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నాటుసారా రహిత జిల్లాగా ప్రకాశం ప్రభుత్వ ప్రకటన సంతోషంగా ఉంది

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా
సమిష్టి బాధ్యతతోనే నాటుసారా రహిత జిల్లాగా సాధ్యం
జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)

ప్రకాశం జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా బుధవారం ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని, దీనికి కృషి చేసిన సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఒంగోలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌తో కలిసి జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశంజిల్లా ను నాటుసారా రహిత జిల్లాగా ప్రకటిస్తూ డిక్లరేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ (తరువాయి 5లో...)

## యోగా కార్యక్రమంను విజయవంతం నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టాలి

కలెక్టర్‌లను ఆదేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)

ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమం విజయవంతగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు పటిష్ఠంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా యోగాంధ్ర కార్యక్రమం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. (తరువాయి 5లో...)



## రైతులు భయపడొద్దు... మోసపోవద్దు

# మనది రైతు ప్రభుత్వం

నల్ల బర్లీ పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి
కింజరపు అచ్చంనాయుడు



(షణ్ముఖ వెలుగు బ్యూరో, బాపట్ల, జూన్ 19)

రైతులు భయపడొద్దు... మోసపోవద్దు... మనది రైతు ప్రభుత్వం, నల్ల బర్లీ పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి కింజారపు అచ్చంనాయుడు భరోసా ఇచ్చారు. పర్చూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు రిబ్బన్ కత్తిరించి గురువారం ప్రారంభించారు. ముందుగా పర్చూరు ప్రధాన కూడలి నుంచి మార్కెట్ యార్డ్ వరకు రైతులు నిర్వహించిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. పుష్పాలతో ఆయనకు ఘనంగా ఆహ్వానం పలికారు. మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం గోదామును ఆయన పరిశీలించారు. హెచ్ డి ఆర్, హెచ్ డి ఎం రకం బ్లాక్ బర్లీ పొగాకు ఒక క్వింటా ధర రూ. 12వేలు, హెచ్ డి ఎక్స్ రకం పొగాకు ఒక క్వింటా రూ.ఆరు వేలు ధరతో మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి ప్రకటించారు. నల్ల బర్లీ పొగాకును రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా కొనుగోలు చేస్తుందని మంత్రి అచ్చంనాయుడు తెలిపారు. రైతులు రాజుగా ఉండాలి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించేలా అన్ని వనరులను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తోందన్నారు. రైతుల కష్టాలన్నీ తీరుస్తున్నాం, రహదారులు, నీటి ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి ప్రధమ ప్రాధాన్యతనిస్తున్నారని వివరించారు. 90% రాయితీపై స్ప్రింక్లర్లు, బిందు (తరువాయి 4లో...)



# రైతులు భయపడొద్దు...మోసపోవద్దు
# మనది రైతు ప్రభుత్వం











సేద్యానికి సంబంధించిన యంత్రాలను పంపిణీ చేశామన్నారు. గత ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1,650 కోట్లను చెల్లించామన్నారు. గడిచిన ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. రైతులకు 24 గంటల్లోనే డబ్బులు చెల్లించిన ఘనత ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిర్చి, మామిడి, కొబ్బరి, బ్లాక్ బర్లీ పొగాకు పంటలకు తీవ్ర సమస్య వచ్చిందన్నారు. మిర్చి ధర తగ్గకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళిక బద్ధంగా మద్దతు ధరతో కొనుగోలు చేశారన్నారు. మామిడి పంటకు మద్దతు ధరను ప్రభుత్వం కల్పించిందన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను సాగు చేయాలని రైతులపై ఒత్తిడి తెచ్చిన కంపెనీలు ఇప్పుడు దిగుబడి రాగానే చేతులెత్తేశాయని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులకు అండగా నిలిచిందన్నారు. చరిత్రలో ఎక్కడా, ఎప్పుడు లేనట్లుగా ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలులు ప్రారంభించిందన్నారు. కొనుగోలు చేసిన పొగాకును విదేశాలకు ఎగుమతి చేయాలంటే నాణ్యతను, మార్క్ ఫెడ్ నిబంధనలను రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు. పొగాకు రైతులకు సుమారుగా రూ.500 కోట్లు నగదు రానున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. పొగాకు రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి అచ్చంనాయుడు స్పష్టం చేశారు. ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులకు రైతులు గురిగాకుండా ప్రభుత్వం నూతన విధానాలతో ముందుకు వెళ్తుందన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు, భూమి, వాతావరణ సమతుల్యతను బట్టి ఎలాంటి పంటలు సాగు చేయాలో ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, అధికారుల సూచన మేరకు రైతులు పంటల సాగు చేయాలన్నారు. ప్రభుత్వ సూచనలు పాటిస్తే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలను అధిగమించవచ్చన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తుందన్నారు. రైతుల కళ్ళల్లో కన్నీరు చూడరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ తెలిపారు. 20 మిలియన్ కేజీల బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఇందుకొరకు నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్ధంగా నిర్వహించాలని ఆయన సూచించారు. అధికారులంతా రైతులకు సేవ చేయాలనే దృక్పథంతో విధులు నిర్వహించాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు రోజులకోసారి సమీక్షిస్తున్నారని వివరించారు. నష్ట పోతున్న రైతులను ఆదుకోవడానికి మొట్టమొదటిసారిగా ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేస్తుందన్నారు. రానున్న సంవత్సరంలో ఇలాంటి తప్పులు చేయకుండా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచనలు చేశారు. ఎలాంటి పంటలు వేయాలో రైతుల ఇంటి వద్దకే వచ్చి వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పిస్తారని వివరించారు. రైతులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మార్క్ ఫెడ్ ఎండి మంజీర్ జిలాని సమూన్ చెప్పారు. రైతులు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. కొనుగోలు కేంద్రానికి తెచ్చే పొగాకు 20 శాతానికి మించి తేమ ఉండరాదని స్పష్టం చేశారు. కొనుగోలులంతా ఆన్ లైన్ లోనే జరుగుతుందన్నారు. పేర్లు నమోదు చేసుకున్న రైతులకు నిర్ణయించిన తేదీలలోనే విక్రయించాలని, కేటాయించిన పరిమాణాన్ని మాత్రమే తీసుకువెళ్లాలన్నారు. అవగాహనతో సమస్యలన్నీ తొలగిపోతాయని స్పష్టం చేశారు. రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా ఆదుకోవటానికే ప్రభుత్వం ముందుకు వచ్చి బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. దేశ చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. పొగాకు అమ్మకాలలో ఇబ్బందులు తొలగించడానికే రెండు గ్రేడ్లుగా విభజించిందన్నారు. ప్రతి రైతు పండించిన పొగాకు ఉత్పత్తిని గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు సీఎం యాప్‌లో నమోదు చేస్తారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతులు గోదాము దగ్గరకు పొగాకును ఎప్పుడు తీసుకుని రావాలి, ఎంత ఉత్పత్తి తీసుకురావాలి, ఏ సమయంలో రావాలో రైతు ఫోన్ నంబర్లకు మెసేజ్ వస్తుందన్నారు. మెసేజ్ వచ్చినప్పుడు మాత్రమే రైతులు పంటను తెచ్చుకోవాలన్నారు. సమాచారం లేకుండా గోదాముల వద్దకు పొగాకు పంటను తీసుకువెళ్లరాదన్నారు. అనుమతి లేకుండా హెచ్‌డీఎం బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేయరాదన్నారు. కంపెనీల నోటి మాటలు నమ్మి మోసపోవద్దు, లిఖితపూర్వక ఒప్పందాలు ఉంటేనే పొగాకు పంటను సాగు చేయాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు మొగ్గు చూపాలన్నారు. పంటల సాగు విషయంలో వ్యవసాయశాఖ సిబ్బంది సూచనలు పాటించి సహకరించాలన్నారు. రైతుల పరిరక్షణ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. చివరి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు కొనుగోలు సాధ్యం కాదని రైతులు అపోహ పడ్డారని, అసాధ్యాన్ని హస్త ప్రభుత్వం సుసాధ్యం చేసిందన్నారు. విదేశీ మరకద్రవ్యం అధికంగా వచ్చే బ్లాక్ బర్లీ పొగాకు పంటను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పొగాకు పంట అత్యధికంగా పర్చూరు నియోజకవర్గంలోని రైతులు సాగు చేశారని, వారికి ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందన్నారు. తదుపరి ఏ పంట వేసుకోవాలో ప్రభుత్వం నిర్ణయం మేరకు పంటలు సాగు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రణాళికతో ముందుకు సాగాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, వేర్ హౌసింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్, లేట్ క్యాప్ చైర్మన్ ఎరిక్షన్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, జిల్లా సహకార శాఖ అధికారి శ్యాంసన్, బుడ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు తదితర శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా రహిత జిల్లాగా ప్రకాశం







ఈ సంవత్సరం ఫిబ్రవరి 19న రాష్ట్ర స్థాయి "నవోదయం 2.0" కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించుకుని ప్రకాశం జిల్లాను నాటు సారా రహిత జిల్లా గా మార్చేందుకు సంకల్పం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యు, అటవీ శాఖల అధికారుల సహకారంతో ఈ నాలుగు నెలల కాలంలో జిల్లాలో నాటు సారా తయారుదారులను, వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని వారిలో అవగాహన కల్పించడం, నాటుసారా యూనిట్స్ ను నిర్మూలన చేయడం వంటి చర్యలు తీసుకోవడం వలన ఈ రోజు ప్రకాశం జిల్లా ను నాటు సారా రహిత జిల్లా గా ప్రకటించడానికి అవకాశం కలిగిందని, దీనికి కృషి చేసిన సంబంధిత శాఖల అధికారులకు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రత్యేక అభినందనలు తెలియచేసారు. ఒక సారి ప్రకాశం జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించిన తరువాత, జిల్లాలో ఎక్కడా నాటు సారా తయారీ, వినియోగం జరగకుండా నిరంతరం మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఐడి లిక్కర్ పీడిత గ్రామాల జాబితాను 8 మండలాల్లో ఎ.బి.సి. కేటగిరి లుగా విభజించడం జరిగిందని, ఎ కేటగిరిలో 2 గ్రామాలు, బి కేటగిరిలో 27 గ్రామాలు, సి కేటగిరిలో 6 గ్రామాలను మొత్తం 35 గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల్లో నాటుసారాను నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించే సంబంధిత రాయితీలను, పథకాలను వారికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో సారా తయారీ, రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవటం, పలు శాఖలతో ప్రజలకు వాటి వలన కలిగే దుష్ప్రభావాలు, పరిణామాలు గురించి పూర్తీ స్థాయిలో అవగాహన కల్పించటం వలన నాటుసారా రహిత జిల్లాగా ఈ రోజు ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా మరియు నెక్స్ట్ జనరేషన్ ఈ వృత్తిలో కొనసాగకుండా జిల్లాలో నాటుసారా తయారీ మరియు సరఫరాను పూర్తిగా నిరోధించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో నాటుసారాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసు శాఖ క్షేత్రస్థాయిలో పూర్తి సహకారం అందిస్తుందని, నేడు ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్స్ అందుబాటులో వున్నాయని, ముఖ్యంగా మనుషులు వెళ్ళలేని ప్రదేశాల్లో డ్రోన్స్ సహకారంతో వారిని గుర్తించి నాటుసారాను అరికట్టుటకు అవకాశం ఉంటుందని, దీనికి పోలీస్ శాఖ తరపున సాంకేతిక పరంగా మరియు ఇతర పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం నవోదయం 2.0 పై అవగాహన కలిగించే కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ హేమంత్ నాగరాజు, అసిస్టెంట్ కమీషనర్ దయాసాగర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం, డిఆర్డిఎ పిడి నారాయణ, ఎస్ బి ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఎక్సైజ్ శాఖ సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం మెరుగు

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి











**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 19)**

యోగాతో ఆరోగ్యం, మానసిక స్థితి, శరీర దారుఢ్యం మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గురువారం, చీరాల మండలం చీరాల వాడరేవు రోడ్డులోని నగలవనంలో యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రపంచం అంతా జరుపుకుంటుందని అన్నారు.యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని ఆయన తెలిపారు. యోగాను ఎన్నో సంవత్సరాల కిందట ఋషులు, పూర్వికులు రూపకల్పన చేశారని ఆయన అన్నారు. దయనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే వారి శరీరం ఆరోగ్యంగా,మానసిక స్థితి సమతుల్యతతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి యోగ ప్రక్రియను భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందని,ప్రపంచమంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం పనికి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి కి ప్రతిపాదించారని ఆయన తెలిపారు. అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని ఆయన తెలిపారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు 172 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. యోగ పట్ల అనేక దేశాలు ఆకర్షితులై వారు యోగాను చేస్తూ వాటి ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు. గతంలో గుజరాత్ రాష్ట్రంలో లక్ష 53 వేల మందితో ఒక యోగ కార్యక్రమాన్ని నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో నమోదైనదని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రంలో అత్యంత భారీగా ఒక మాస్ యోగ నిర్వహించి ఆ చరిత్రను తిరగరాయడానికి జూన్ 21వ తేదీన విశాఖపట్నం ఆర్కే బీచ్ నుండి శ్రీకాకుళం వరకు 5 లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో యోగా కార్యక్రమాలను మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జూన్ 21న ఆంధ్రప్రదేశ్ లో 2 కోట్ల మందితో ప్రతి జిల్లాలో, మండలంలో, గ్రామాలలో 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో రామాపురం బీచ్ మరియు సూర్యలంక బీచ్ లో పెద్ద ఎత్తున 10 వేల మందితో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2047 సంవత్సరం నాటికి ఆర్థికంగా, సంక్షేమంగా భారతదేశం వికసిత్ భారత్ వైపు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా, మానసిక సమతుల్యతతో ప్రజలు మరింత దృఢంగా ఉండటం కోసం యోగాను మనం నిర్ణయించుకున్నామని ఆయన అన్నారు. యోగాంధ్రకు సమాంతరంగా ప్రజల దగ్గర సౌభాగ్యమే కాకుండా మంచి మనసు, శరీరం, ఆరోగ్యం ఉండాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ తో పాటు యోగాంధ్రగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ యోగాను అలవాటు చేయడానికి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు. యోగా వలన మేలు జరుగుతుందని, ఆరోగ్యపరంగా వచ్చే సమస్యలను కొంతవరకు తగ్గించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ యోగ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై మరియు అధికారులపై ఉందని అన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో భారీ ఎత్తున 5 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 11 అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, జిల్లా అధికారులు, ఎన్ సి సి విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఆర్‌సీలో మూలుగుతున్న బ్యాగులు, పుస్తకాలు

ప్రయివేటు పాఠశాలల్లో అయితే పాఠశాలలు తెరవక ముందే పాఠ్యపుస్తకాలు తల్లిదండ్రులకు అంట గట్టి వేలకు వేలు జేబులు నింపుకున్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రం ఇంత వరకు బ్యాగులు, పుస్తకాలు చేరలేదు. కొండపి మండల విద్యాశాఖాధికారి నిర్లక్ష్యంతో నేటి వరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదలైన పుస్తకాలు, బ్యాగులు కొండపి ఎంఆర్సి భవనంలోనే మూలుగుతున్నాయి.






వారం రోజులు గడిచినా నేటికీ పాఠశాలలకు వీటిని చేర్చలేదంటే మండల విద్యాశాఖాధికారికి విద్యార్థుల జీవితాల పై ఏ పాటి శ్రద్ధ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైని జిల్లా విద్యాశాఖాధికారి వాస్తవాలను పరిశీలించి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు స్కూల్ బ్యాగులు, పాఠ్య పుస్తకాలు చేర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఆ దిశగా జిల్లా విద్యాశాఖ అడుగులు వేస్తుందో లేదో వేచి చూడాలి మరి...!

# యోగా కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపట్టాలి



ఒంగోలు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, డిఆర్ఓ చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, కిరణ్ కుమార్, డిఆర్డీఏ, మెప్మా పిడి లు నారాయణ, శ్రీహరి, బీసీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్, ఆర్ఐఓ సైమన్ విక్టర్, ఆయుష్ అధికారులు డా.భీమ్ నాథ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులతో మాట్లాడుతూ, ఈ నెల 21న జిల్లాలో జరిగే అంతర్జాతీయ యోగ కార్యక్రమంనకు సంబంధించి అన్నీ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు నిర్దేశించిన విధంగా యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్, ఇన్‌చార్జిల మ్యాపింగ్ ప్రక్రియను వంద శాతం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

# ముస్తాబయిన కనిగిరి ఎస్సీ 2 బాలుర హాస్టల్







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 19)**

కనిగిరి ఎస్సీ 2 బాలుర హాస్టల్ కనిగిరిలోని గార్ల పేట రోడ్డు నందు హాస్టలను సుందరీకరణగా తీర్చిదిద్దారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు హాస్టల్ నందు చేర్చేందుకు సిద్ధంగా ఉంది. విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాస్టల్ నందు చేర్పించి మీ పిల్లలను చదివించుకున్నందుకు అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఆలోచించి హాస్టల్ నందు చేర్పించాలని కోరారు.

# ఏడాదికి రెండు వందల రోజులు పని కల్పించాలి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 19)**

ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజులు పని దినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేజీ మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెన్నురుపాడు, మూగచింతల గ్రామంలో ఉపాధి కూలీలు పని వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. ఉపాధి కూలీలకు వేతనాలు 15 రోజుల లోపల ఇవ్వాలి. అనంతరం వడ్డీతో కలిపి ఉపాధి కూలీలు వేతనాలు పంపిణీ చేయాలి. ఇది చట్టం మాట. అది అమలు అయ్యే విధంగా అధికారులు కూడా సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు. సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి, పలుగు పార తట్ట మెడికల్ కిట్టు టెంటు ఇవ్వాలని చట్టం చెబుతుంది. అమలు చేసినందుకు అధికారులు పూను కోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు . ఉపాధి కూలీలు ఐక్యంగా నిలబడి ఉపాధి పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీ మీద ఉందన్నారు. 2006వ సంవత్సరంలో ఇచ్చిన పనిముట్లు తప్ప ఇప్పటివరకు పనిముట్లు ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుంచాల బ్రహ్మయ్య, తుమ్మ బ్రహ్మయ్య, తాలూరి గోవిందు తుమ్మ అంకమ్మ, తదిరులు పాల్గొన్నారు.

# నేడు రెవెన్యూ డే తహాశీల్దార్ టి శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 19)**

జూన్ 20వ తేదీ శుక్రవారం "రెవెన్యూ డే" సందర్భంగా ఉలవపాడు తహాశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహించబడుతుందని తహాశీల్దార్ టి శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ గ్రీవెన్సు డే నందు అన్ని గ్రామాల రెవెన్యూ రికార్డులు ప్రజలు పరిశీలించుకోవచ్చున్నారు. సమస్యల పరిష్కారానికి అర్జీలు దాఖలు చేసుకొని పరిష్కరించుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# మోడీ పాలన సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ కాలం

## బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు

## బీజేపీ వికసిత భారత కరపత్రాల ఆవిష్కరణ, ఇంటింటికి పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు,జూన్ 19):**
కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వికసిత భారత్ కోసం ఈ 11 సంవత్సరాల అమృతకాలంలో సేవా సుపరిపాలనతో... పేదల అభివృద్ధికి, ప్రజల ఉన్నతికి, ఆరోగ్య రక్షణకు, దేశ రక్షణకు, దేశాభివృద్ధికి ఎన్నో విధాలుగా అద్భుతమైన పథకాలను రూపొందించి ఉన్నతంగా అమలు చేయుచున్నారని, భవిష్యత్తులో విశ్వ గురువుగా భారతదేశాన్ని నిలపడానికి ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ విశేషమైన కృషి చేస్తున్నారని ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక అన్నవరప్పాడు కాలనీలో ఒంగోలు మండల బిజెపి అధ్యక్షురాలు దేవరపల్లి శ్రీ లక్ష్మీ ఆధ్వర్యంలో వికసిత భారత్ అమృతకాలం 11 సంవత్సరాల సేవ సుపరిపాలన పై ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరణ కార్యక్రమంలో సెగ్గం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదలకు సేవ అణగారిన వర్గాలకు గౌరవం కల్పిస్తూ 81 కోట్ల భారతీయ ప్రజలకు ప్రధానమంత్రి గరీబ్ అన్న కళ్యాణ యోజన పథకం కింద ఉచిత బియ్యాన్ని పంపిణీ చేశారని, రైతు సంక్షేమానికి భరోసాగా కిసాన్ సమ్మన్ నిధి, ఫసల్ యోజన, మెగా ఫుడ్ పార్క్ లను ప్రారంభించారని, నారీ శక్తి సమ్మన్ లో



భాగముగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్, మాతృ వందన యోజన కల్పించారని మరియు ముస్లిం మహిళలకు బాసటగా త్రిపుల్ తలాక్ రద్దు పరిచారని, యువశక్తిని బలోపేతం చేయడానికి మేక్ ఇన్ ఇండియా స్టార్టప్ ల ప్రోత్సాహాన్ని విద్యా విధానంలో మార్పులను తీసుకువచ్చారని తెలిపారు. మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని పన్ను రాయితీలు, సూర్య ఘర్ యోజన వంటి పథకాలను తెచ్చారని, ప్రజల ఆరోగ్యం కోసం ఆయుష్మాన్ భారత్ ను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పివి శివారెడ్డి మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో మోడీ పాలన సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ కాలమని, ప్రజలందరూ ప్రధాని మోదీ సేవా సుపరిపాలనను అవగాహన చేసుకోవాలని, దేశ రక్షణకు, రైతులకు, యువతకు, ఆరోగ్య రక్షణకు మోదీ తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని, రానున్న రోజుల్లో భారతదేశం విశ్వ గురువుగా నిలుస్తుందని కావున ప్రతి ఒక్కరు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి, మోడీకి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. తదుపరి అన్నవరప్పాడు లో ఇంటింటికి వికసిత భారత కరపత్రాలను పంపిణీ చేసి మోడీ పాలన, పథకాలను గృహస్థులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, మాజీ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, ఉపాధ్యక్షులు అమర సింహం, ఒంగోలు కో అసెంబ్లీ కన్వీనర్ సీతారామయ్య, మరవడీ సెల్ కన్వీనర్ మోడీ, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బి విజయరావు, జిల్లా మీడియా కన్వీనర్ ధనిశెట్టి రాము నాయుడు, మండల అధ్యక్షురాలు దేవరపల్లి శ్రీ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

### డిసిసి అధ్యక్షులు షేక్ సైదా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)**
లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు, జన నాయక్ రాహుల్ గాంధీ 55వ జన్మ దినోత్సవ వేడుకలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా కేక్ కత్తిరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఒక విశిష్టమైన వ్యక్తిత్వం గల వ్యక్తిని, రాగద్వేషాలకు తావివ్వకుండా దేశ ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని భావించే వ్యక్తిని ఈ దేశం అన్ని రంగాలుగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో పని చేస్తున్నటువంటి మహెూన్నతమైనటువంటి భావాల గల నాయకుడని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 3456 కిలోమీటర్ల మేర "భారత్ జోడో యాత్రతో" పేరుతో పాదయాత్ర చేసి దేశ ప్రజలకు భరోసాను నమ్మకాన్ని కలిగించిన వ్యక్తిని, అనేక అవమానాలు ,ఆటుపోట్లు ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడిన ప్రతిపక్ష నాయకుడని 2029 ఎన్నికల్లో ఈ దేశానికి ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ఎన్నిక కావడం తథ్యమని సైదా ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిలు ఎం. జాబ్, షేక్ రవూఫ్, కేకేసి రాష్ట్ర కార్యదర్శి సుధీర్ వర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శివ ,శేఖర్, బలరాం, అంకబాబు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర వివరాలతో

# ఐడీఆర్ఎన్ పోర్టల్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)**
విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేలా అవసరమైన సమాచారంతో ప్రత్యేకంగా ఐ.డి.ఆర్.ఎన్ (ఇండియన్ డిజాస్టర్ రిసోర్స్ నెట్వర్క్ ) పోర్టల్‌ను రూపొందించినట్లు కేంద్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ వెబ్‌సైట్‌కు సంబంధించి గురువారం అన్ని జిల్లాల విపత్తుల నిర్వహణ అధికారులతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించింది. ప్రకాశం భవనం నుంచి డిఆర్ఓ బి.చిన ఓబులేసు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. విపత్తుల సమయంలో వివిధ రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం కోసం ఈ వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు కేంద్ర అధికారులు తెలిపారు. విపత్తుల నిర్వహణ విధులతో సంబంధం ఉన్న అన్ని శాఖల అధికారులు తమ వద్ద ఉన్న పరికరాలు, మానవ వనరుల వివరాలను ఈ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని వారు సూచించారు.



# వరల్డ్ సికిల్ సెల్ డే కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 19)**
పామూరు టౌన్ అంకాలమ్మ వీధి ఎస్టీ కాలనీ నందు వరల్డ్ సికిల్ సెల్ డే సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం లో ముఖ్య అధితిగా టీడీపీ నాయకులు రెండో ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ గారు పాల్గొన్నారు. తదుపరి ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఆకుపాటి వెంకటేష్, సి హెచ్ ఓ సురేష్ మాట్లాడుతూ అవగాహన కల్పించారు. సికిల్ సెల్ అనీమియా అనేది ఎర్ర రక్త కణాలకు సంబంధించిన ఒక జన్యుపరమైన రుగ్మత. సాధారణంగా ఎర్ర రక్త కణాలు గుండ్రంగా , మృదువుగా ఉండి, రక్తప్రవాహంలో సులభంగా కదులుతాయి. ఇవి శరీరంలోని భాగాలకు ఆక్సిజన్ ను తీసుకువెళ్లడంలో సహాయపడతాయి. అయితే, సికిల్ సెల్ అనీమియా ఉన్నవారిలో, ఎర్ర రక్త కణాలు గట్టిగా, జిగటగా మరియు కొడవలి ఆకారంలో ఉంటాయి. ఈ ఆకారంలో ఉన్న కణాలు సులభంగా కదలలేవు మరియు రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటాయి. దీని వలన నొప్పి, అలసట, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి.

**పొడిబారిన చర్మం:** చర్మం పొడిగా, పెళుసుగా మారవచ్చు.

**సంక్రమణలు :** సికిల్ సెల్ అనీమియా ఉన్నవారు సంక్రమణలకు గురయ్యే అవకాశం ఉంది, ఎందుకంటే వారి రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది.

**క్షీణించిన అవయవాలు :** కణాల గడ్డకట్టడం వల్ల శరీరంలోని కొన్ని అవయవాలకు రక్త ప్రవాహం తగ్గుతుంది, దాంతో అవి దెబ్బతింటాయి.

**చికిత్స :**

**నొప్పి నివారణ :**
నొప్పి నుంచి ఉపశమనం పొందడానికి నొప్పి నివారణులు, వేడి చికిత్స , విశ్రాంతి సహాయపడతాయి.

**రక్త మార్పిడి :** తీవ్రమైన సందర్భాల్లో, ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలను మార్పిడి చేయడం అవసరం కావచ్చు.

**ఎముక మజ్జ మార్పిడి :** ఇది సికిల్ సెల్ అనీమియాకు ఒక చికిత్సా విధానం, కానీ ఇది అన్ని సందర్భాలలోనూ సాధ్యం కాదు.

**ఔషధాలు :** కొన్ని మందులు సికిల్ సెల్ అనీమియా యొక్క లక్షణాలను తగ్గించడానికి , సమస్యలను నివారించడానికి సహాయపడతాయి అని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక ప్రజలకు రక్త పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆవుల బండ్లమ్మ నారాయణ, బ్రహ్మానందం, సురేష్, ప్రేమమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ కంచర్ల రామయ్య మృతి తీరని లోటు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 19)**
ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ స్థాపకులు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కంచర్ల రామయ్య మృతి పట్ల కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డాక్టర్ రామయ్య తన వృత్తి జీవితాన్ని ఒక సాధారణ దినపత్రిక విలేఖరిగా ప్రారంభించి, అంచలంచలుగా ఎదుగుతూ విద్యారంగంలో తనదైన ముద్ర వేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని స్థాపించి, దశాబ్దాల పాటు విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించారు. ఆయన సేవలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రశంసించారు. డాక్టర్ రామయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే ప్రార్థించారు.

# డాక్టర్ కంచర్ల రామయ్య మృతిపై ఎంపి మాగుంట సంతాపం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)**
ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజి అదినేత స్వర్గీయ కంచర్ల రామయ్య మరణ వార్త తనకు ఎంతో దిగ్భ్రాంతి కలిగించింది. ఈ విషయం ఢిల్లీలో తనకు తెలిసిన వెంటనే ఆయన కుమారుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో ఫోనులో మాట్లాడానన్నారు. కంచర్ల రామయ్య జర్నలిస్ట్‌గా ప్రజలకు, ఇంజినీరింగ్ కాలేజి అధినేతగా విద్యార్థి లోకానికి ఎనలేని కృషిచేసి ప్రజా నేతగా మంచి గుర్తింపు పొందారు. మంచితనానికి -మానవత్వానికి ఆయన నిలువెత్తు నిదర్శనం. ఆయన లేని లోటు జిల్లా ప్రజానీకానికి మరియు విద్యార్థులకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలిపారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన డాక్టర్ షేక్ నాయబ్ రసూల్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 19)**
తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం ప్రకాశం జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు డాక్టర్. షేక్ నాయబ్ రసూల్ మర్యాదపూర్వకంగా కలిసారు. నాకు అవకాశం కల్పించిన కనిగిరి నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ డాక్టర్, దద్దాల నారాయణ యాదవ్‌కు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియచేసుకుంటున్నట్లు తెలిపారు.

# శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థి యస్వంత్‌కు ఏపీ లాసెట్ 2025లో అద్భుత విజయం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)**
శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థి సుంకె యస్వంత్ స్టేట్ ర్యాంక్ 133 (హాల్ టికెట్ నం: 3573010180) ఆంధ్రప్రదేశ్ లా సెట్ ( ఏపీ లా సెట్- 2025)లో ప్రతిభ కనబరిచి ఐదు సంవత్సరాల ఎల్ఎల్‌బీ కోర్సుకు అడ్మిషన్ పరీక్షలోఅత్యుత్తమ ఫలితాన్ని సాధించాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, శ్రీ ప్రతిభ విద్యా సంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు (చైర్మన్), నల్లూరి సీతా రామాంజనేయులు, (వైస్ చైర్మన్) సంస్థ సీఈవో నల్లూరి జయప్రకాశ్ నారాయణ్, విద్యార్థిని అభినందించారు. ఈ ఫలితం కళాశాల ఖ్యాతిని మరింత పెంచుతూ, ప్రతిభతో పాటు శిక్షణా నాణ్యతను ప్రతిబింబిస్తున్నదని వారు పేర్కొన్నారు.



# యోగాంధ్ర సరే అస్పృశ్యత నిర్మూలన ఆంధ్ర కావాలి

**సివిల్ రైట్స్ డే జరపని కూటమి ప్రభుత్వం యోగ డేలు జరపటమా?**
**యోగాంధ్రా పేరుతో మోడీ మెప్పు కోసం కోట్లు ఖర్చు పెడుతున్న కూటమి ప్రభుత్వం**
**దళిత సంక్షేమ నిధులు విడుదల చేయాలి**
**నీలం నాగేంద్రరావు డిమాండ్**




**షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)**

ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానమంత్రి మోడీ మెప్పు కోసం యోగాంధ్ర జరుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు రాజ్యాంగం నిషేధించిన అస్పృశ్యత నిర్మూలన ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. అంటరానితనం నిర్మూలనకు గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు జీవోలుగా ఇచ్చిన చంద్రబాబు ప్రతి నెల 30వ తేదీన మండల స్థాయిలో జరపవలసిన సివిల్ రైట్స్ డే జరపకుండా వైజాగ్ లో ప్రధానమంత్రి సమక్షంలో యోగ డే జరపడం చంద్రబాబు సనాతన ధర్మ పరిరక్షణకు నిదర్శనం అన్నారు. నాగాలాండ్, మణిపూర్ లో క్రైస్తవులను ఊచ కోత జరిపితే సంవత్సరం అయినా అటువైపు కన్నెత్తి చూడని మోడీ యోగాంధ్ర పేరిట విశాఖపట్నం కి రావడం సిగ్గు సెట్ అన్నారు. శారీరక శ్రమ చేసేవారికి యోగాసనాలతో పని లేదన్నారు. కూలి పని చేసుకునే పేదలకు జీవితమంతా యోగాసనాలేనన్నారు. శారీరక శ్రమ లేని ధనవంతులు భూస్వాములకు మాత్రమే యోగాసనాలు అవసరమన్నారు. కరోనా సమయంలో కూడా కరోనా నివారణ కోసం శాస్త్రీయమైన వైద్య విధానాలు అవలంబించకుండా మోడీ ప్రభుత్వం దేశ ప్రజలను వెర్రి పువ్వులను చేసిందన్నారు. కరోనా నివారణకు ఇళ్లలో టార్చ్ లైట్లు దీపాలు వెలిగించాలని ప్లేట్లు కొట్టి శబ్దం చేయాలని బిజెపి పార్టీ మోడీ దేశ ప్రజల చెవిలో మూఢనమ్మకపు పువ్వులు పెట్టారన్నారు. ప్రభుత్వ వైఫల్యం వలన కరోనా సమయంలో ఎంతోమంది ప్రజలు వైద్య సదుపాయం లేక దుర్మరణం చెందారన్నారు. కరోనా వలన చనిపోయిన వలస కూలీలకు నష్టపరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశిస్తే కరోనా వలన చనిపోయిన వారి లెక్కలు తమ వద్ద లేవని ప్రభుత్వాలు చేతులెత్తేసాయన్నారు. సనాతన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా యోగ డే వేడుకలు కూటమి ప్రభుత్వం జరుగుతుందన్నారు. లక్షల మందితో యోగ డే జరిపి గిన్నిస్ రికార్డు పొందాలని కూటమి ప్రభుత్వం హూ ఉవ్విళు ఊరుతుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఏడాది పాలన ముగిసిన గత సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ కు మంజూరు చేసిన 431 కోట్ల ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. మరలా ఈ ఆర్థిక సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్ రుణాల పేరిట 50 సంవత్సరాల వయసు అర్హతతో రుణాలు దక్కకుండా ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల కంటే ఘోరంగా రూల్స్ పెట్టి మరల ఎస్సీ ఎస్టీ రుణాల ప్రక్రియను ఆపేసారన్నారు. అట్టహాసంగా ఏప్రిల్ 11 పూలే జయంతి నాడు బీసీల తో పాటు కాపు తదితర అగ్రకులాలకు మంజూరు చేసిన రుణాల ప్రక్రియ కోటమీ ప్రభుత్వం పబ్లిసిటీ స్టంట్ గా మిగిలిపోయింది అన్నారు. గ్రామాలలో తాగునీరు పొలాలకు సాగునీరు కోసం కృషి చేయకుండా నదులకు జలహారతి పేరిట మోడీ ప్రభుత్వం ప్రజల్ని మతోన్మాదులుగా తయారు చేస్తుందన్నారు. పుణ్యం పేరట శవాలు తేలియాడే గంగా నదిలో హిందుత్వాన్ని వ్యాపింప చేయటం కోసం కోట్లు ఖర్చుపెట్టి కుంభమేళ మోడీ ప్రభుత్వం జరిపిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజ్యాంగబద్ధంగా ఇవ్వవలసిన సబ్సిడీ రుణాలు కూడా ఇవ్వని కూటమి ప్రభుత్వం వందల కోట్లు ఖర్చుపెట్టి సనాతన ధర్మ ఆచరణలో భాగంగా యోగాంధ్ర పేరిట విన్యాసాలు చేయటం తగదన్నారు. ప్రతి నెల 30వ తేదీన మండల స్థాయిలో జరపవలసిన సివిల్ రైట్స్ డేని జరపని చంద్రబాబు ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ మెప్పు కోసం వందల కోట్లు దుర్వినియోగం చేస్తూ యోగ డేలు జరగటం కూటమి ప్రభుత్వ బానిసత్వ పాలనకు సనాతన ధర్మ ఆచరణకు దర్పణం అని నీలం నాగేంద్రరావు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, కసుగుర్తి రాజు, ఆనంద్ తదితరులున్నారు.

## వైసీపీ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఇంచార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 19)**

గురువారం తాడేపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డిని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి రాజకీయాలపై ఆయన పలు విషయాలను జగన్మోహన్‌రెడ్డికి వివరించారు.

## ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, టీడీపీ మహిళా నాయకురాలి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 19)**

ఆదోని మండలం డానాపురంలో దళిత సర్పంచును అవమానించిన ఎమ్మెల్యే పార్థసారథి, తెలుగుదేశం నాయకురాలు గుడిసె కృష్ణమ్మ పై ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ డిమాండ్ చేశారు. ఆధోని మండలం పరిధిలోని దనాపురం గ్రామంలో ఈ నెల 16వ తేదీ సోమవారం సాయంత్రం కూటమి ప్రభుత్వ సంవత్సర పాలనకు సంబరాలు జరుపుకుంటూ వీధుల్లో తిరుగుతూ నడి వీధిలో గుడి కట్టమీద జరిగిన సభలో దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్‌ను అవమానించడం బాధాకరమన్నారు. ఆ సభ దగ్గర ఎమ్మెల్యే పార్థసారథి సభను ప్రారంభించి మాట్లాడే మధ్యలో గ్రామ సర్పంచ్ ను పిలవడమనేదే ఏమి ఆయన క్రిస్టియనా అని అవమానించడం అన్నారు. వేదికపైనే సర్పంచ్ కుల ప్రస్తావన చేస్తూ ఎస్సీ కాబట్టి వేదికపైకి రాడు అని టిడిపి పార్టీ రాష్ట్ర నాయకురాలు గుడిసె కృష్ణమ్మ రా ఇక్కడ కింద నిలబడు అనిచెప్పడం, దానికి ఎలాంటి రియాక్షన్ లేకుండానే ఎమ్మెల్యే మిన్నకుండటం వివక్షను ప్రోత్సహించడం తప్ప వేరే కాదన్నారు. దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ వేదిక దగ్గరికి వచ్చినా పైకి పిలవకుండా కిందే నిలబెట్టి మాట్లాడడం అంటరానితనాన్ని అక్షరాల పాటించిన దానికి సంకేతం అన్నారు. ఏడాది పాలనలో ఏం సాధించారో తెలియదు కానీ, రాజ్యాంగ హక్కులను గౌరవించి, సాటి మనిషిని మనిషిగా చూడటాన్ని నేర్చుకోవాలని హితువుపలికారు. ఆదోని ఎమ్మెల్యే రోజువారీగా గట్టిగా మాట్లాడే వట్టి మాటలను కట్టిపెట్టి, ఆదోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంటరానితనాన్ని అంతమొందించాలన్నారు.



## శివారు ప్రాంతాల అభివృద్దే ముఖ్య ద్యేయం

**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 19)**

శివారు ప్రాంతాలు అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరుస్తాయని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం కనిగిరి పట్టణంలోని శివ నగర్ కాలనీల్లో మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పర్యటించి ప్రజలతో మమేకమై ప్రజల యొక్క సమస్యలను ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయి లో అడిగి తెలుసకున్నారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో విద్య వైద్యం వ్యాపారలకు ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించుట ద్వారా అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. రోడ్లు నీటి సరఫరా విద్యుత్తు మురికి నీటి పారుదల వంటి మౌలిక సదుపాయాలు కల్పించి ద్వారా అభివృద్ధి చేయుటము జరుగుతుందని ఆయన కొనియాడారు. మున్సిపల్ అధికారులు ప్రజల యొక్క సమస్యలు తెలుసుకొని త్వరిత గతిన పరిష్కరించే దిశగా పని చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కార్మికులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలి

**లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)**

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేయాలని, రాజకీయ కక్షలు కాకుండా ప్రజల సంక్షేమం కోసం పాటు పడాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ జీఎస్ఆర్‌కేఆర్ అన్నారు. వెంకట రమణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ మహిళా అధ్యక్షురాలు గోలి పద్మజ ను ఆయన పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం చీమకుర్తి లో పద్మజ నివాసంలో దుండగులు దాడి చేసి అభరణాలు ఎత్తుకెళ్లారు. చికిత్స పొందుతున్న పద్మజను విజయ శ్రీ, విజయ్ కుమార్‌లు పరామర్శించారు. పోలీసులు వెంటనే దోషులను పట్టుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు కేశవ్, శివరాం, బుద్ధ కోటి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సుల పై స్పెషల్ డ్రైవ్




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 19)**

జిల్లా ఉపరవాణా అధికారి ఆదేశాల మేరకు గురువారం మార్కాపురం పట్టణంలో ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సుల పైన స్పెషల్ డ్రైవింగ్ నిర్వహించిన వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు అన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్స్‌కి తగిన సూచనలు, స్కూల్ బస్సులో ఆర్సీ ఇన్సూరెన్స్, పీయుసీ మెడికల్ కిట్టి, ఫైర్ సీలిందర్, తప్పనిసరిగా ఉండాలి, లేని పక్షంలో వాహనాల పైన కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సింగయ్య మృతికి కారణమైన వారిపై కేసు నమోదు చేయాలి

**సాతులూరి కుమార్**



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 19)**

బుధవారం సత్తెనపల్లి జగన్ పర్యటనలో దళిత వ్యక్తి మృతికి కారణం అయిన వారి పై కేసులు నమోదు చేయాలని పల్నాడు జిల్లా ఎస్పీని ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ కలిసి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిన్న మాజీ సీఎం జగన్ కాన్వాయ్‌లోని కారు ఢీకొని దళిత వ్యక్తి సింగయ్య చనిపోయాడు కారు ఢీకొన్న తర్వాత కనీసం ఆయన్ని పట్టించుకోకుండా పక్కన ముళ్ల పొదల్లో విసిరేసి వెళ్లిపోయారు. సింగయ్య చనిపోయాడని తెలిసినా కూడా కనీసం పరామర్శించడానికి కూడా రాకపోవడం సిగ్గుచేటన్నారు. రెంటపాళ్లకి చెందిన వైసీపీ నేత నాగమల్లేశ్వరరావు కేవలం బెట్టింగులు పెట్టి చనిపోయాడన్నారు. బెట్టింగులు గంజాయి మరణాలు గతంలో జగన్మోహన్‌రెడ్డి 175 ఎంఎల్ఏ సీట్లకు 175 వస్తాయని రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేయడం వలన అందరూ బెట్టింగులకు పాల్పడి అప్పులతో వారి ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. ఒక నాగమల్లేశ్వరరావు మరణం కాదు రాష్ట్రంలోని బెట్టింగ్ మరణాలకు మొత్తానికి కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదు

### హెల్మెట్ పై అవగాహన కల్పించిన సీఐ, ఎస్ఐ





(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 19)

కంభం పట్టణంలోని వై జంక్షన్ లో హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై అవగాహన నిర్వహించారు కంభం సీఐ మల్లికార్జున,ఎస్సై నరసింహారావు. కంభం పట్టణం నుండి ప్రయాణించే పలు ద్విచక్ర వాహనాలను తన సిబ్బందితో హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్‌పై అవగాహన కల్పించిన అనంతరం సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపటం నేరమని నేరం రుజువు అయిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఒక్కోసారి జరిమానా, జైలు శిక్ష రెండూ పడే అవకాశం ఉందని, అలాగే వాహన దారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపటం నేరమని, హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఎమ్మెల్యేలు కూన రవికుమార్, కందుల నారాయణరెడ్డి, కృష్ణ ప్రసాద్







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 19)

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆముదాలవలస, పెదన, మార్కాపురం ఎమ్మెల్యేలు కూన రవికుమార్, కందుల నారాయణరెడ్డి, కాగిత కృష్ణ ప్రసాద్‌లు కోరారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గంలో పొందూరు ఎంపీడీఓ కార్యాలయం నందు గురువారం ఈ నెల 21న విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా నిర్వహించబోయే యోగాంధ్ర కార్యక్రమం పై అధికారులు, కూటమి ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు యోగాంధ్రకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలను సమీకరించడంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలు మండల అధికారులు, కూటమి ముఖ్య నాయకులు చిగిలిపల్లి రామ్మోహన్, కిల్లి నాగేశ్వరావు, బలగ శంకర్ భాస్కర్, అన్నెపు రాము, అనకాపల్లి రంగనాయకులు, బాడాన శేషగిరి, మండల పరిధిలోని ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# కొండపిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ
### కొండేపి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 19)

దేశాన్ని రక్షించేది ఒక్క రాహుల్ గాంధీ మాత్రమే అని కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ తెలిపారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుక సందర్భంగా కొండేపి లోని ప్రభుత్వ ఆసుపత్రి లో సుమారు వందమంది రోగులకు పళ్ళు ఆసుపత్రి సిబ్బందికి డాక్టర్లకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు అన్ని ఇన్ని కావని సాక్షాత్తు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పైనే అవాకులు చవాకులు పేలుతున్నారంటే వీరు ఏ స్థాయిలో రాజకీయ విధ్వంసం చేస్తున్నారో దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని దేశాన్ని కాపాడగలిగే శక్తి ఒక రాహుల్ గాంధీకి మాత్రమే ఉందని దేశ ప్రజలు భావిస్తున్నారని రాహుల్ గాంధీ భావితరాలకు కాబోయే ప్రధాని అని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేపి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు, జరుగుమల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నరెడ్డి వెంకటేశ్వర్లు, టంగుటూరు మండల కాంగ్రెస్



అధ్యక్షులు బి శశి కుమార్, ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పోలయ్య, అనపర్తి కోటయ్య, జి రవికుమార్, ఇతర మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి చదువుకి అండగా సూర్యా శ్రీ ట్రస్ట్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)

ఒంగోలులోని బండ్లమెట్లకు చెందిన సలాంకి అమ్మ నాన్న చిన్నప్పుడే వదిలిపెట్టి వెళ్లారు. ఆ బాబుకి టే కేర్ గా జాబ్ చేస్తున్న సుమతి అనే ఆమె పెంచుకోంది. ఈ బాబుకి ఇంటర్ ఫస్టియర్లో 92% మార్కులు వచ్చాయి. పేద కుటుంబానికి చెందిన సలాంకి పై చదువులకు ఆర్థిక మత లేదు. సూర్యాశ్రీ ట్రస్ట్ కి సంప్రదించడం వల్ల సూర్యా శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళి కృష్ణ , ఎన్ఆర్ఐ నరేష్ కుమార్ మద్దితో మాట్లాడి నరేష్ కుమార్ సహకారంతో నేడు మండవ మురళీకృష్ణ స్వయంగా కాలేజ్ కి వెళ్లి కరస్పాండ్‌తో మాట్లాడి ఆ విద్యార్థి పరిస్థితి వివరించి కాలేజీ ఫీజు, పుస్తకాలు కింద 31000 చెల్లించారు అంతే కాకుండా ఆ విద్యార్థికి నూతన వస్త్రాల కోసం రూ.1500లు సహాయం చేశారు. విద్యార్థి బాగా చదువుకోవాలని సూచించారు. బాగా చదువుకుంటే భవిష్యత్తులో కూడా మన సూర్యా శ్రీ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ ఎస్కే సర్దార్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 19)

మండలంలోని పై రెడ్డిపాలెం, విప్పగుంట గ్రామాలలో గురువారం వ్యవసాయ అధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు ప్రభుత్వ పథకాలు మరియు సబ్సిడీలు పై అవగాహన కల్పించి, వ్యవసాయ శాఖ నుండి రైతులకు పచ్చి రొట్టె విత్తనాలు జనుములు 80 కింటాలు అందుబాటులో ఉన్నాయని, రైతులకు 50% రాయితీతో కిలో రూ 54.50 అందచేస్తున్నారు కావున రైతులు మీ సంబంధిత రైతుసేవ కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకుని నగదు చెల్లించి తీసుకోవచ్చని ఆయన తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మీ పేర్లు ఈ కేవైసీ చేసుకున్న రైతులందరికీ 7000 రూపాయలు మీ బ్యాంక్ ఖాతాలకు జమవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఎం శ్రీనివాసులు, షేక్ సులేమాన్, గ్రామ పెద్దలు కర్ణ కోటిరెడ్డి, ఉన్నం కొండలరావు, రైతుల పాల్గొన్నారు.




## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడికి వినతి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 19)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి ఏఎంసి చైర్మన్ గా ప్రతిపాదించిన డాక్టర్ సయ్యద్ ఇమాంసా, కొండాయపాలెం సర్పంచ్ సన్నెబోయిన సుబ్బారావులు గురువారం పర్చూరులో జరిగిన పొగాకు రైతుల కార్యక్రమంలో పొగాకు రైతుల సమస్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చన్నాయుడిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ రైతులు వద్ద ఉన్న ప్రతి పొగాకు బేలుకు గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వం కొనడం జరుగుతుందని, రైతులు ధైర్యంగా ఉండాలని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొగాకు రైతులు తమ ఆనందం వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే దివి శివరాంకు జన్మదిన శుభాకాంక్షలు

### సామాజిక ఆరోగ్య కేంద్ర మాజీ ఛైర్మన్ దార్ల మల్లికార్జున



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 19)

కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానం మేరకు ఎంతో మంది సామాన్య కార్యకర్తలను గ్రామస్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయికి తీర్చిదిద్ది



తెలుగుదేశం పార్టీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అందించిన కందుకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దివి శివరాంకు సామాజిక ఆరోగ్య కేంద్ర మాజీ ఛైర్మన్ దార్ల మల్లికార్జున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# టిటిడి ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)

తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలోని ప్రసిద్ధ ఆంధ్రకేసరి విద్యాకేంద్రం ప్రాంగణంలో ఈ నెల 19వ తేదీ సాయంత్రం 4 గంటలకు "యోగాంధ్ర" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో యోగ అవగాహన పెంపొందించేందుకు, శారీరక -మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడాన్ని లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని అందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొనడం విశేషం. పతంజలి పీఠానికి చెందిన ప్రముఖ యోగ గురూజీ గంధవల్ల బాలసుబ్రహ్మణ్యం గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, యోగ యొక్క ప్రాముఖ్యత, ప్రాచీనత, ఆధునిక జీవనశైలిలో దాని ప్రాసంగికతపై శ్రావ్యంగా మాట్లాడారు.

అనంతరం విద్యార్థులతో కలిసి సూర్యనమస్కారాలు, వివిధ యోగాసనాలు సమిష్టిగా చేయించారు. విద్యార్థులచే సుమారు 45 నిమిషాలపాటు యోగాసనాలు చేయించడం జరిగింది. యోగాసనాల ప్రదర్శన సమయంలో విద్యార్థులు ఎంతో శ్రద్ధ, నిబద్ధతతో పాల్గొని ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. గురూజీ సూచనలతో శ్వాస నియంత్రణ, ధ్యాన సాధన వంటి అంశాలపై కూడా ప్రాధాన్యతనిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రకేసరి విద్యాసంస్థల కరస్పాండెంట్, సెక్రటరీ పి చెంచురామయ్య, ప్రిన్సిపాల్ కె వెంకటరెడ్డి, టిటిడి సూపరింటెండెంట్ కాంతికుమార్, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ, ఆంధ్రకేసరి విద్యాసంస్థల బోధనా సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత వైభవోపేతంగా మార్చిన విద్యార్థుల ఉత్సాహం, అధ్యాపకుల సహకారం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమం అనంతరం యోగ గురూజీ శ్రీ గంధవల్ల బాలసుబ్రహ్మణ్యంను ఘనంగా సన్మానించారు. పూర్తి కార్యక్రమం ఉత్తమ ఆధ్యాత్మిక శాంతిని, ఆరోగ్య ప్రయోజనాలను విద్యార్థులకు చేరువ చేసినట్లు అందరి అభిప్రాయం.





## ఉద్యోగ పదోన్నతులలో వర్గీకరణ అమలు చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

సుజన్ మాదిగ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)

ఎస్సీ ఉద్యోగుల ప్రమోషన్లలో వర్గీకరణ అమలు జరిగే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చట్ట సవరణ ద్వారా నోటిఫికేషన్ జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగానే, ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించిందని అదేవిధంగా ఎస్సీ ఉద్యోగుల ప్రమోషన్లలో వర్గీకరణ అమలు చేసే విధంగా, జీవోకు సవరణ చేసి పదోన్నతుల్లో కూడా వర్గీకరించడం ద్వారా ఎస్సీ ఉద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాదిగలను అన్ని విధాలుగా మోసం చేశారని దుయ్యబట్టారు. అందుకే గత ఎన్నికల్లో ఆ ప్రభుత్వానికిమాదిగలు బుద్ధి చెప్పి, కూటమి ప్రభుత్వానికి మాదిగలు, మాదిగ ఉప కులాలు అండగా నిలబడ్డారని తెలియజేశారు. ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగానే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన చిత్తశుద్ధిని చాటుకొని, ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిలుగా వర్గీకరించటంతో పాటుగా, ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చే ప్రమోషన్‌లో కూడా వర్గీకరణ అమలు చేయడం మును పెన్నడు ఏ ప్రభుత్వం చేయనీ విధంగా, అమలు చేసిన కూటమి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు త్యాగరాజు మాదిగ, విజయ మాదిగ, శీను మాదిగ, జయరాజు మాదిగ, శేఖర్ మాదిగ, ఇలియాజర్ మాదిగ, ఏసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## బాలుడి పై కుక్కలు దాడి

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 19)

కొండపిలో వీధి కుక్కల స్వైర విహారం కొండపిలోని కామేపల్లి రోడ్లో పాత సచివాలయం దగ్గర రెండేళ్ల బాలుడు పై రావూరి గోపీచంద్ బాలుడిని తీవ్రంగా గాయపరిచాయి. స్థానిక ప్రాథమిక హాస్పటల్ తీసుకువెళ్లి చికిత్స చేయించారు . వారం రోజుల క్రితం టంగుటూరి వెళ్లే రోడ్డులో మోటర్ సైకిల్ పైన పెడుతున్న వాహదారులను రాత్రిళ్లు ఇద్దర్ని వెంబడించి, కరవడంతో ప్రాథమిక హాస్పటల్ చికిత్స చేయించుకొని వెళ్లిపోయారు. ఇకనైనా కొండపి పంచాయతీ అధికారులు స్పందించి వీధి కుక్కల నుంచి కాపాడాలని కొండపి ప్రజలు కోరుతున్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి మూడేళ్ల శిక్ష

# బాధిత బాలికకు న్యాయం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)

పిల్లలపై అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేసే దిశగా మరోసారి న్యాయ వ్యవస్థ శక్తివంతంగా స్పందించింది. 2020 మే 31న జరిగిన పోక్సో కేసులో నిందితుడైన మాధవరావుకు మూడేళ్ల జైలు శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ ఒంగోలు పోక్సో కోర్టు గురువారం తీర్పు ఇచ్చింది. ఈ కేసు కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇంటి వద్దనే ఉన్న ఏడవ తరగతి బాలికను పిలిచి మిద్దెపై గోళం (బొచ్చె) తీసుకురమ్మని చెప్పిన మాధవరావు (వయసు 38 సంవత్సరాలు) ఆ బాలిక వెనక వెళ్ళి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ ఘటనపై అప్పటి ఏఎస్ఐ గోపాలకృష్ణ కేసు నమోదు చేసి, నేరవివరాలను క్రిమినల్ నంబర్ 65/2020గా నమోదు చేశారు. కేసు వివరాలను సమగ్రంగా పరిశీలించిన ఎస్ఐ వి.సాంబశివరావు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. అనంతరం చార్జ్ షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. ఈ కేసులో సమయానికి సాక్షులను కోర్టులో హాజరు పరచడంలో పోలీస్ విభాగం నిరంతరం కృషి చేసింది. ప్రభుత్వ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు వాదించారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మార్గదర్శకత్వంలో పోక్సో మానిటరింగ్ టీం సమర్థంగా కేసును ముందుకు నడిపింది. అందులో భాగంగా సాక్ష్యాధారాలతో నిందితుడిపై నేరం రుజువైంది. దీంతో న్యాయమూర్తి కె. శైలజ నిందితుడికి మూడేళ్ల జైలు శిక్షను విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేసు విచారణలో కీలక పాత్ర పోషించిన అప్పటి కొమరోలు ఎస్ఐ సాంబశివరావు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావు, కోర్టు లైజన్ ఏఎస్ఐ ఈ.వి. స్వామి, కానిస్టేబుల్ ఎం యల్లమంద, కొమరోలు పోలీస్ కానిస్టేబుల్ అట్లా సుబ్బారెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ పిల్లలపై నేరాలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి నేరాలకు పాల్పడే వారు తప్పించుకునే అవకాశమే లేకుండా కోర్టులో సమర్థంగా కేసులు నడిపి శిక్ష పడేలా చూస్తున్నాం అన్నారు. ఈ తీర్పు బాధితురాలికి న్యాయం అందించడమే కాకుండా, భవిష్యత్‌లో ఇటువంటి నేరాలకు అడ్డుకట్ట వేస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## భాగ్యనగర్ నగరవాసుల కళ నెరవేర్చిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)

ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ ఫోర్త్ లైన్‌లో స్కూల్ బస్సులు, మోటార్ వెహికల్స్, కారులు, అనేక వాహనాలు నిరంతరం తిరుగుతూనే ఉండేవి, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రోడ్ కనిపిస్తూ ఉండేది కాదు. వర్షాకాలంలో గుంతలులో వర్షపు నీరు చేరి గుంతలు కనపడక అనేక వాహనదారులు కింద పడిన రోజులు కూడా ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని సార్లు మొరపెట్టుకున్న రోడ్డు


వెలుగు

'హై టెన్షన్' గుంతలు

అధ్వాన్నంగా మారిన మంగమ్మ కాలేజి - ఒంగోలు బస్టాండ్ రహదారి ఇబ్బందులు పడుతున్న ప్రజలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 21)

అండర్ గ్రౌండ్ లోని హై టెన్షన్ వైర్ కోసం గత ప్రభుత్వంలో తీసిన గుంతలను పూడ్చకపోవడం తో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు చేరడంతో రోడ్ అధ్వాన్నంగా మారింది. మంగమ్మ కాలేజి నుండి ఒంగోలు బస్టాండ్‌కు వస్తున్న ఆర్టీసీ బస్‌లు గాని ఇతర వాహనాలు గానీ ఆ గుంతలో పడి ఇరుక్కు పోతున్నాయని, వాహనాలు గుంటూరు రోడ్ నుండి అద్దంకి బస్టాండ్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంటున్నాయి. నీరు నిలవటం వల్ల గుంతలు కనపడక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు, డ్రైవర్లు చెబుతున్నారు. అలాగే భాగ్యనగర్ 4వ లైన్‌లో కూడా ఒంగోలులో కురుస్తున్న (తరువాయి 4లో...)

www.shanmukhavelugu.com
22 Oct 2024 - Page 3



వేసిన దాఖలు లేవని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫోర్త్ లైన్‌లో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయడంతో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుకు భాగ్యనగర్ 4వ లైన్ నగర వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఒంగోలు నగరంలో అభివృద్ధి జరగాలంటే దామచర్ల జనార్ధన్ వల్లే సాధ్యమని ప్రజలు చెబుతున్నారు.

## ఫ్లోరోసిస్ వ్యాధి నియంత్రించేందుకు అవగాహన సదస్సు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 19)

పొదిలి అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ వి అనిల్ కుమార్ ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ కార్యక్రమం ఫ్లోరోసిస్ వ్యాధి నియంత్రించేందుకు చేపట్టిన సమావేశంలో భాగంగా పొదిలి అర్బన్ పీహెచ్‌సీలో ఆవరణలో రోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యుపీహెచ్‌సీ డాక్టర్ శరత్ చంద్ర, డిస్ట్రిక్ట్ ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ వి అనిల్ కుమార్, ఫ్లోరోసిస్ ఎల్‌టీ అంజిరెడ్డి, హెచ్‌ఏఎల్ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎన్‌ఎం, ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.




## జేవీవీ జిల్లా మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 19)

ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు కనిగిరి నియోజకవర్గం పామూరులో జూన్ 22వ తేదీన ఆదివారం జరగనున్నట్లు జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ భాష అన్నారు ఈ సందర్భంగా కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గోడ పత్రికను కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటసుబ్బయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక 37 సంవత్సరాల నుంచి ఆరోగ్య రంగంలో, విద్యారంగంలో, సైన్స్ రంగంలో విశేష సేవలు అందించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, డాక్టర్ ఆయేషా, డాక్టర్ కె టి సి పాపారాయుడు, షేక్ గయాజ్ భాష, మాట్లాడుతూ పామూరులో జూన్ 22 మయూరి ఫంక్షన్ హాల్లో జరగనున్న జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

## టీఆర్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 19)

టీఆర్‌ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ కందుకూర్ ప్రిన్సిపల్ శ్రీ షేక్ నాగూర్ వలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసముగా యోగా సాధన విద్యార్థిని,విద్యార్థులు , స్టాఫ్ నిర్వహించడం జరిగింది. "మెగా యోగ డే"గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నం సముద్ర తీరాన ఐదు లక్షల మందితో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రధాన మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు. వారికి టి ఆర్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల తరఫున స్వాగతాంజలి తెలియజేస్తున్నాము . యోగాంధ్ర 2025లో భాగంగా 21 జూన్ నాడు టిఆర్‌ఆర్ కళాశాల ఆవరణంలో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి ఈ ప్రకటనలో తెలిపారు.

## బొద్దులూరివారిపాలెంలో పొలం పిలుస్తోంది






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 19)

ఒంగోలు మండలం ఉలిచి యూనిట్ బొద్దులూరివారిపాలెం గ్రామంలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరయ్యారు. అందులో భాగంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ , ప్రకృతి వ్యవసాయం గురించి, పీఎండీఎస్ గురించి ప్రధానంగా రైతులతో మాట్లాడడం జరిగింది. ఏవో రమేష్, యూనిటీ ఇంచార్జ్ మాధురి, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా. పీఎండీఎస్ వేయాలి అని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేయాలి అని తెలిపారు. పీఎండీఎస్ ఉపయోగాలు గురించి గ్రామం జరుగుతున్న ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. ఏం డి ఎస్ ఎన్ని రకాలు ఉన్నాయో మ్. మాధురి ఏవో రమేష్ గారికి చూపించడం జరిగింది పిఎండిఎస్ కిడ్స్ 2 ఏవో రమేష్, మాధురి మేడం చేత ఇప్పించారు. అలానే మండే మార్కెటింగ్ గురించి కూడా రైతులకు చెప్పడం జరిగింది. జామాయిల్లో వంగా, మిర్చి వేయటం జరిగింది. ఏవో దాన్ని విజిట్ చేయటం జరిగింది. కార్యక్రమానికి రైతులు, వీఏఏ కేశవ, వీఏఏ బాలకృష్ణ, ఐసీఆర్‌పీఎస్ ఐశ్వర్య. కృష్ణవేణి. మరియమ్మ, నాని విజయవంతం చేశారు.